# తెలుగుగంగ కాలువ పనులకు మోక్షం ప్రసాదించండి

**- సాగునీటి కష్టాలు తీర్చండి - శాసనసభలో ఎమ్మెల్యే నెలవల**

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో ఉన్న తెలుగుగంగ బ్రాంచి కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కోరారు. బుధవారం ఆమె శాసనసభలో మాట్లాడుతూ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పుణ్యమా అని ఉమ్మడి నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలో తెలుగుగంగ కాలువ వలన రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగులోకి వచ్చాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కారణాలతో విడుదల చేసిన జీఓ నంబర్ 365తో నియోజకవర్గంలో తెలుగుగంగ కాలువ పనులు అర్థాంతరంగా ఆగిపోయి ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల పరిధిలో ఉన్న తెలుగుగంగ 7వ బ్రాంచి కాలువ కింద 71 వేల 705 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ప్రస్తుతం నిలిచిపోయిన పనులు ప్రారంభించాలంటే 71.36 కోట్ల రూపాయల నిధులు అవసరమని అధికారులు అంచనాలు తయారు చేశారని చెప్పారు. అలాగే 14 ఆర్ మేజర్ కాలువ కింద 21 వేల 236 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. ఈ కాలువను దొరవారిసత్రం మండలం నెలబల్లి నుంచి పూలతోట వరకు విస్తరించగలిగితే మరిన్ని ఎకరాలకు సాగునీరు సంవృద్ధిగా అందుతుందని నెలవల విజయశ్రీ చెప్పారు. ఇందుకోసం 8.20 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అధికారులు అంచనాలు సిద్ధం చేసి ఉన్నారన్నారు. 8వ బ్రాంచి కాలువకు సంబంధించి 11 వేల 300 ఎకరాలు ఆయకట్టు ఉందని, ఈ బ్రాంచి కాలువ తడ మండలం మాంబట్టు నుంచి రామాపురం వరకు విస్తరించగలిగితే అదనంగా మరో 15 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆమె విజ్ఞప్తి చేశారు

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# వీళ్ళు మళ్ళీ గెలుస్తారా!?

**-వైసిపిని వీడి...ఓటేసిన జనానికి టోకరా!**



ప్రభాతవార్త-తిరుపతి

తిరుపతి నగరపాలక సంస్థ తొలి కౌన్సిల్‌లో 2021లో వైసిపి తరపున పోటీచేసిన, ఏకగ్రీవాలైన అధికశాతం కార్పొరేటర్లు రాబోయే ఎన్నికల్లో మళ్ళీ గెలుస్తారా?అనే అనుమానాలు నగరజనంలో మొదలైంది. ఇప్పటికే గెలిచిన పార్టీని వీడి ఓట్లేసిన జనాన్ని విస్మరించి తమ పబ్బం గడుపుకుంటున్న కార్పొరేటర్ల పనితీరుపై ఆయా డివిజన్లలో జనం తిట్టుకుంటున్నారు. ఇందుకు ప్రతిసోమవారం నగరపాలకసంస్థ కార్యాలయంలో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక,డయల్ యువర్ కమిషనర్"కు వెల్లువెత్తుతున్న సమస్యలే నిదర్శనంగా తెలుస్తోంది. నగరంలోని 50 డివిజన్లలో అధికంగా రోడ్లు బాగలేక పోవడం, పారిశుధ్యం అధ్వాన్నం, మురుగుకాలువలు దెబ్బతినడం, వీధికుక్కల బెడద,నీటికొరత వంటి ప్రధాన సమస్యలు వినిపిస్తున్నాయి. మరి గత ఐదేళ్ళలో ఈ గెలిచిన కార్పొరేటర్లు జనానికి ఏం ఒరగబెట్టారనేది మాత్రం సమాధానాలు లేని ప్రశ్నలే. ప్రజల సమస్యలపై పోరాటం చేసి, వారికి అందుబాటులో ఉండాల్సిన చాలామంది కార్పొరేటర్లు చుట్టపుచూపుగా కనిపిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జనానికి సేవచేయడంకంటే తమ పబ్బం గడుపుకుని అజమాయిషీ చేయడానికే సరిపెట్టేస్తున్నారనేది నగరంలోని జనం వాపోతున్నారు. 2021 ఎన్నికల్లో 50 డివిజన్లకుగాను ఒక కార్పొరేటర్ టిడిపి మినహాయించి 48మంది వైసిపి అనుచరులే. వీరిలో 20మందివరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరంతా తొలిఏడాది వారివారి డివిజన్లలో సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టినా చివరకు నాలుగేళ్ళుగా గాలికొదిలేశారనే వాస్తవం జనం గుప్పుమంటున్నారు. తిరుపతి నగరపాలకసంస్థకు తొలిసారిగా జరిగిన కౌన్సిల్ ఎన్నికలుతో కార్పొరేటర్లకు కొంత ప్రాధాన్యత, పేరు ఉంటుందని భావించారు. ఆ దిశగా అప్పట్లో ఇప్పటి కీలక కార్పొరేటర్లు వైసిపి జెండాపైనే గెలిచారు. ఆ వరుసగా మూడేళ్ళు తమతమ పబ్బం గడుపుకుని తమవారికి పనులు చక్కబెట్టడానికే సమయం వెచ్చించారనేది ఇప్పుడు వినిపిస్తున్న విమర్శలు. ఎవరూ కూడా గతంలోనూ డివిజన్లలో కనీస మౌళిక సౌకర్యాల కల్పనపై, జనం సమస్యలపై గొంతెత్తిన పాపానలేదనేది నగరపాలక అధికార వర్గాల్లోనూ హాట్‌టాపిక్. ఈ దరిమిలా 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో కొద్దిరోజులుకు తిరుపతిలో నగరపాలక కౌన్సిల్‌లో వైసిపి కార్పొరేటర్లు తమ పనులు చక్కబెట్టుకునేందుకు అధికార పార్టీ వైపు మొగ్గుచూపారు.అదే సమయంలో కౌన్సిల్‌లో ఖాళీ అయిన ఒక ఉపమేయర్ పదవికోసం పోటీపడ్డారు. అయితే అనూహ్యంగా కౌన్సిల్‌లో కనీసం బలంలేని ఒక టిడిపి కార్పొరేటర్‌కు వైసిపిని వీడిన కార్పొరేటర్లు 25మంది వరకు మద్దతు పలికి అండగా నిలిచారు. మద్దతుపలికిన కార్పొరేటర్లకు ఏకంగా మేయర్ పదవితోబాటు పలు కీలక కాంట్రాక్టులు పనులు కట్టబెడతామనేది ఊరించారని గుప్పుమంటోంది. అయితే గత 18నెలలుగా తిరుపతిలో వైసిపినీ వీడిన కార్పొరేటర్లు పరిస్థితి అయోమయంగా మారింది. అటు నుయ్యి ఇటు గొయ్యిఅనే చందంగా గెలిచిన పార్టీలో లేక కూటమిలో టిడిపిలో చేరలేక మిన్నకుంటున్నారు. మరీ జనం సమస్యలపై గొంతుకను వినిపిస్తున్న దాఖలాలు లేవనేది జనంలో బలంగా విమర్శలు. రానున్న కొద్దిరోజుల్లో ఈ కౌన్సిల్ పదవీకాలం ముగిసే సమయం దగ్గరపడింది. మరీ స్తబ్ధుగా ఉంటున్న కార్పొరేటర్లు మళ్ళీ వారివారి డివిజన్లలో జనం నాడి పట్టుకుని గెలవగలరా? అనేది మాత్రం కాలమే నిర్ణయించనుంది. మరి కొందరు జనసేనపార్టీలో చేరినా ఆ కార్పొరేటర్లు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారనేది చర్చ.

టెన్త్ విద్యార్థుల వంద రోజుల ప్రణాళికపై ఎంఇఓలు, హెడ్మాస్టర్లతో సమీక్షిస్తున్న కలెక్టర్

# టెన్త్‌లో...ఉత్తమ ఫలితాలపై దృష్టి

**- బాధ్యతగా విధులు నిర్వహణ - పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు రూ.10 లక్షలు మంజూరు - మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్**

చిత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మార్చి 16 నుండి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తీసుకురావడంపై పూర్తి దృష్టి కేంద్రీకరించాలని మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల హెడ్మాస్టర్లను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ టెన్త్ విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికపై ఎంఇఓలు, హెడ్మాస్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగురపచడానికి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు ఒకే సామాజిక-ఆర్థిక నేపథ్యం, ఒకే పాఠ్యసామాగ్రి, ఒకే బోధనా విధానాలు వున్నప్పటికీ ఫలితాల్లో తేడాలు కన్పిస్తే దీనికి ప్రధాన బాధ్యత హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులేనన్నారు. పనితీరు సక్రమంగా లేని హెడ్మాస్టర్లను అవసరమైన మార్చడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, సమాజం మద్దతుతోనే నిర్ణయాలు తీసుకుంటామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా టెన్త్ ఫలితాలు తగ్గిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. అలాగే పాఠశాలల్లో క్రమశిక్షణ అత్యంత కీలకమని, క్రమశిక్షణ లోపిస్తే మొత్తం వ్యవస్థ వైఫల్యంగా మారుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో పనితీరు బలహీనంగా వున్న 25 నుండి 30 పాఠశాలలను గుర్తించి నిరంతరం పర్యవేక్షణ చేపడ్తామన్నారు. ఎంపిడిఓలు, తహసిల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాఠశాలలను సందర్శించి బోధన, హాజరు, ఫలితాలను పరిశీలించాలని ఆదేశించారు. తాను ఉపాధ్యాయుల నుండి అద్భుత ఫలితాలు ఆశించడం లేదని 5 నుండి 10 శాతం మెరుగుదల తప్పనిసరిగా వుండాలని స్పష్టం చేశారు. ప్రతి మండల విద్యాశాఖ అధికారి బుధ, శుక్రవారాల్లో పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య విషయం, వెనుకబడిన సి, డి గ్రేడ్ విద్యార్థులు పురోగతిలో వుండేవిధంగా హెడ్మాస్టర్‌తో చర్చించి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని ఆదేశించారు. అలాగే నైన్త్ నుండి విద్యార్థులకు సైన్స్, గణితం, ఆంగ్లము, హిందీ భాషలపై ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. అలాగే పిఎంఎస్ఆర్ఐ పథకం అమలులో భాగంగా మార్చి 31వ తేదీ నాటికి అన్ని పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన నీరు అందించాలని, దీని కోసం పాఠశాలకు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆర్ఓ ప్లాంట్‌లపై నివేదికలు అందిస్తే నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి టీచర్ విద్యార్థులను దత్తత తీసుకుని వారికి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, సర్వశిక్షాభియన్ పిఓ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బల వ్యాధి నుండి...

# పశువులను కాపాడండి!

**-స్పందించని వెటర్నరీ అసిస్టెంట్ -రైతులే తమ పశువులకు డాక్టర్లుగా మారుతున్నారు**

భాకరాపేటఫిబ్రవరి 18 ప్రభాతవార్త : చిన్నగొట్టిగల్లు మండలం చిట్టిచెర్ల గ్రామం తుమ్మచేనుపల్లిలో గత కొన్ని రోజులుగా పశువులకు గత కొన్ని రోజులుగా పశువులకు బొబ్బల వ్యాధి విపరీతంగా వ్యాపిస్తోంది. దీని వల్ల పశువులు తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నాయి. ఈ వ్యాధి ఊరంతా ప్రబలుతోంది, పశువుల దగ్గరికి వెళ్లాలన్న దుర్వాసన వస్తుండడంతో రైతులు భయపడుతున్నారు. ఈ విషయంపై సచివాలయ సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ, వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. నాలుగు రోజుల కిందట సుబ్రహ్మణ్యం అనే రైతుకు చెందిన సూటి ఆవు చనిపోవడంతో, ఆ రైతు ఆశలు అడియాసలాయ్యాని బాధపడుతున్నాడు. ఇప్పటికైనా సరైన వైద్యం అందక పోతే పశువుల పరిస్థితి విషమిస్తోంది. అధికారులు స్పందించి పశువులకు అవసరమైన చికిత్స మరియు టీకాలు అందించాలని రైతులు కోరుకుంటున్నారు. ఈ విషయం పై చిన్న గొట్టిగల్లు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ రమణ కుమారుని వివరణ అడుగా ఆయన నా దృష్టికి ఏమీ రాలేదని మా సిబ్బందితో వెళ్లి పరీక్షి స్తామని తెలిపారు.

# ఆది దంపతుల కళ్యాణం... భక్త జనుల ఆనందం

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి ఆలయ ఇఓ డి.బాపిరెడ్డిని ఆదేశించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ బుధవారం వేకువ జాము 5.01 గంటలకు గావించారు. శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు,మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్యధారణ సందర్భంగా వివాహం చేసుకోవటం ఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది.

**ంగరంగ వైభవంగా కళ్యాణ వేదిక వద్దకు:**

శ్రీకాళహస్తీశ్వరుడు వరుడుగా ఆలయ అలంకార మండపంతో ముస్తాబు చేశారు. అలాగే దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని వధువుగా ఆలయ అలంకార గురుకుల్స్ రాజేష్, సూరిలకు తోడుగా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన అలంకార నిపుణులతో ఇట్టే ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేశారు. స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు తెచ్చి స్వామిని అంబారివాహనంపై, దేవేరిని సింహవాహనంపై ప్రతిష్టించారు. ఓ వైపు బంగారు వాహనాలు, మరో వైపు కన్నులు జిగేలు మనిపించే ఏడువారాల నగలు దానికి తగ్గట్లు డ్రైఫ్రూట్స్ అలంకారాలు హహో అనిపించాయి. శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లను కళ్యాణ వేదిక వద్దకు చేర్చారు. ముందుస్వామి రావటంం తరువాత వధువు రావటం మన వివాహ సంప్రదాయాలకు అద్దం పట్టింది. స్వామి అమ్మవార్ల కళ్యాణ వేదిక పెండ్లి మండపం అలంకారాలు అదిరాయి. చక్కటి పందిళ్ళు, సంప్రదాయాన్ని కళ్ళకు కట్టినట్లు ముగ్గులు, హోమాలు, కలశ స్థాపన వరుడు,వధువు బంధువులు అలాగే అతిథులు,స్వామి అమ్మవార్లతో కళ్యాణం జరిపించుకునే జంటలు చక్కగా ఆశీనులయ్యారు. శాస్త్రోక్తంగా ఆలయఅలంకార గురుకుల్ డాక్టర్ స్వామినాదన్ గురుకుల్, వరదాగురుకుల్, నీచుస్వామి సంబంధం గురుకుల్,కరుణా గురుకుల్,ఎస్ఎంకె అచ్చితా గురుకుల్‌లు పూజలునిర్వహించగా ఆలయ పౌరోహితులు అర్థగిరి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా కళ్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి. స్వామి వారిని పడమర అభిముఖంగా అమ్మవారిని తూర్పు ముఖంగా ప్రతిష్టించారు. వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా కళ్యాణ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా సాగాయి. స్వామి అమ్మవార్ల కళ్యాణం సందర్భంగా సుధాకర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి సంబంధించి, లోకకళ్యాణం గురించి చక్కగా వివరించారు. శివతత్వం ఎవ్వరికీ అంతుపట్టదన్నారు. ఆయన శివపార్వతుల కళ్యాణానికి సంబంధించి వివరిస్తూ చండికేశ్వరుని రాయబారాన్ని వివరించారు. చండికేశ్వరునికిగా ఆలయానికి చెందిన కె.రామకృష్ణ రాయబారాన్ని నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి రాయబారిగా చండికేశ్వరుని రాయభారం సాగింది. దేవేరి అడవిరాజు పుత్రిక శ్మశానాధీశుని వరించటం ఆ విషయాన్ని అడవిరాజు తిరస్కరించటం లాంటి సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చండికేశ్వరుడు చదివి వినిపించారు. అడవిరాజు తిరస్కరించినప్పటికీ పార్వతీ దేవి వినకుండా తాను పరమేశ్వరుని వివాహా మాడటానికి నిర్ణయించుకొనగా ఆ నిర్ణయానికి పరమేశ్వరుడు తాను శ్మశానాధీశుడని కపాలు, పాములు తనకు పూల మాలలని వివరించటం అందుకు పార్వతీ దేవి అంగీకరించే కథను మూడుసార్లురాయబారిగా వెళ్ళి రావటం కథను పండిత పామరులకు అర్థమయ్యేటట్లు చదివి వినిపించారు.

అమ్మవారికి మాంగల్యధారణ చేస్తున్న గురుకుల్

# దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే పట్టు

**-ఏపీ అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే ఆదిమూలం**

అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నాగలాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గంలో చిరకాలంగా నోచుకోని దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఆదిమూలం ఏపీ అసెంబ్లీలో బుధవారం పట్టుబట్టారు. అసెంబ్లీ సమావేశంలో బుధవారం తనకు అవకాశం కల్పించిన స్పీకర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే ప్రసంగం ఆయన మాటల్లోనే ఊత్తుకోట తమిళనాడు సత్యవేడు నియోజకవర్గంలో 79 సంవత్సరాలుగా ఇప్పటికీ ఆ రెండున్నర కి.మీ రోడ్డు వేసుకోలేక పోతున్నామని వాపోయారు. 2001 ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మన గౌరవ ముఖ్యమంత్రి ఈ దాసుకుప్పం బైపాస్) రోడ్డును మంజూరు చేశారు. మన బండ్లు (సత్యవేడు) పోవాలన్నా కూడా తమిళనాడు పైనే పోవాలి. ఆ వైపే అపోలో కంపెనీ, శ్రీసిటీలోని సుమారు 300 ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలకు పోవాలన్నా ఈ దారిలోనే పోవాలి. కనీసం 1.5 కి.మీ తమిళనాడులో పోవడంవల్ల చెక్‌పోస్టులు పెట్టి మన బండ్లు, ఆటోలన్నీ ఆపేస్తున్నారు. ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, ఈ సమస్యలపై ప్రజలందరూ మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం రూ.26 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని గౌరవ ఆర్‌అండ్‌బీ మంత్రి, ముఖ్యమంత్రికి, స్పీకర్‌కి కూడా చెప్పానని తెలిపారు. రూ.26 కోట్లలో రూ.6 కోట్లు ల్యాండ్ అక్విజిషన్‌కు రూ.20 కోట్లు రోడ్డు నిర్మాణానికి, ఈ రోడ్డు నిర్మాణానికి 4 రోజులు పాటు దగ్గరుండి సర్వే చేయించారు. ఆర్‌అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులు చిన్న పొరబాటు చేసి 150 అడుగులు విస్తీర్ణంకు సర్వే చేశారు. రోడ్డు నిర్మాణానికి 100 సరిపోతుందని అలైన్‌మెంట్ మార్చి మళ్లీ ప్రభుత్వానికి పంపించామని, ఇక్కడే మంత్రికూడా ఉన్నారు. గతంలో ముఖ్యమంత్రికి కూడా ఈ ప్రతిపాదనను ఇచ్చానని, ఈ కాపీలన్నీ తమరికి(స్పీకర్)కి కూడా అందిస్తున్నానని అన్నారు. ఈ రోడ్డు(దాసుకుప్పం బైపాస్) చాలా అవసరమని తమిళనాడు బార్డర్‌కు వెళ్ళకుండా మన భూమిలో వెళ్ళడానికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. వెంటనే స్పందించిన స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఈ రోడ్డు సమస్యను మంత్రి నోట్ చేసుకోవాలని చెప్పడం గమనార్హం. అలాగే సత్యవేడులో సీహెచ్‌సీ ఆస్పత్రి ఉందని, అక్కడ ఉన్న శ్రీసిటీలో చాలా కంపెనీలు, అందులో చాలా మంది ఉద్యోగులు కార్మికులు పని చేస్తున్నారు. ఎన్ని ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నా డయాలసిస్ సెంటర్ లేకపోవడం వల్ల 100 కి.మీ దూరం ఉన్న చెన్నై, తిరుపతి పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. కాబట్టి సత్యవేడులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. సత్యవేడులో సీహెచ్‌సీ ఉన్నా మత్తు(అనస్తీషియా) డాక్టర్ లేదని, హఠాత్తుగా యాక్సిడెంట్ జరిగితే పేషెంట్‌కు మత్తు ఇంజక్షన్ ఇచ్చే డాక్టర్ లేకపోతే ఎంత పెద్ద డాక్టర్ అయినా వైద్యం చేయలేదన్నారు.కాబట్టి మత్తు(అనస్తీషియా) డాక్టర్‌ను డయాలసిస్ సెంటర్‌ని సత్యవేడు సీహెచ్‌సీకి మంజూరు చేయాలని మంత్రి(ఆరోగ్యశాఖ)ని మమ్మల్ని(స్పీకర్)ని కోరుతున్నానని తెలిపారు.

# అర్జీలను పారదర్శకత, సమయపాలనతో పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే రెవెన్యూ, భూసమస్యలు పట్టా దారు పాసు పుస్తకాలు, రీసర్వే, కుల దృవీకరణ పత్రాల పై వచ్చు అర్జీలను పారదర్శకత, సమయ పాలనతో సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (శిబిళిళీ) అర్జీల పరిష్కారంపై జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా,ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని (శిబిళిళీ) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్‌లను సమర్థవంతంగా వినియోగించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలన్నారు. రెవెన్యూ క్లినిక్‌లలో స్వీకరించిన మ్యుటేషన్ (పట్టాదారు మార్పులు) దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాల్సిందిగా సూచించారు. భూ రికార్డులకు సంబంధించి పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, సవరణలు, కోల్పోయిన పాస్ పుస్తకాల స్థానంలో డూప్లికేట్‌లు అందజేయడంలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించడం అధికారుల బాధ్యత అని గుర్తుచేశారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్‌రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సభాపతి కళ్యాణం

సభాపతి కళ్యాణం దృశ్యం-హాజరైన భక్తులు

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిసున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా బుధవారం రాత్రి అలయంలో 16కాళ్ళ మండపంలో సభాపతి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. బుధవారం రాత్రి పార్వతీపరమేశ్వరుల కళ్యాణానికి మధ్యవర్తిగా వ్యవహరించిన సభాపతి కళ్యాణాన్ని అంగరంగా వైభవంగా ఏర్పాటు చేశారు. అలయంలోని అలంకార మండపం నుంచి నటరాజస్వామి ఉత్సవ విగ్రహాన్ని శివకామసుందరి ఉత్సవ విగ్రహాన్ని అలయంలో ప్రదక్షణగా 16 కాళ్ళ మండపంలోకి మేళాతాళాలు, మంగళవాయిద్యాలతో తీసుకెళ్ళారు. అక్కడ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్థగిరి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. హోమాలు ఏర్పాటు చేసి మామిడి తోరణాలు,అరటిచెట్లతో ముస్తాబు చేశారు.భక్తుల సమక్షంలో కళ్యాణోత్సవం కనుల పండుగవగా నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణోత్సవ వేదిక వద్ద హోమాలు నిర్వహించారు.స్వామిఅమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు.అనంతర సభాపతిచే అమ్మవారికి మాంగల్యధారణ కార్యక్రమాలను డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిఅమ్మవార్లను చక్కగా అలంకరించి పురవీధులల్లో ఊరేగించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయాధికారులు సిబ్బంది పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

**-23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు -జిల్లా వ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాలు -4 ఫ్లైయింగ్,10 సిట్టింగ్ స్క్వాడ్లు**
**-సీసీకెమెరాల నిఘా నీడలో పరీక్షలు-మీడియా సమావేశంలో ఆర్ఐఓ జి.రాజశేఖర్‌రెడ్డి**

తిరుపతి విద్య, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అర్థ గంట ముందే చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతి ఉండదని ఆర్ఎస్ఐఓ జి.రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బ

## అర్హులందరికి అక్రిడేషన్ కార్డులు : కలెక్టర్

**చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన డిఎంఎసి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన ప్రతి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. దశల వారీగా డిఎంఎసి కమిటీ సమావేశాలు నిర్వహించి అక్రిడేషన్ కార్డులు మీడియా ప్రతినిధులకు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేలాయుధం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ బడ్జెట్

**గుడిపాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమ బడ్జెట్ అని ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల అవసరాలను గుర్తుపెట్టుకుని రూపొందించిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్ష వైకాపా బడ్జెట్‌పై విమర్శలు చేస్తోందని ఆరోపించారు.

## బృంగి, అశ్వ వాహనాలపై ఊరేగిన మొగిలీశ్వరుడు

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం బృంగి, అశ్వ వాహనాలపై మొగిలీశ్వరుడు ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం మూల విరాట్ స్వామి, అమ్మవార్లకు అర్చకులు అభిషేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం వివిధ పుష్పాలతో అలంకరించిన బృంగి వాహనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి మంగళ వాయిద్యాల నడుమ ఆలయ పుర వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా మొగిలి గ్రామానికి చెందిన హిమబిందు, యశ్వంత్‌కుమార్‌లు వ్యవహరించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాత్రి అశ్వ వాహనంపై స్వామిని ఊరేగించారు. వివిధ పుష్పాలు విద్యుత్ దీపాలతో అలంకరించిన అశ్వ వాహనంపై ఉత్సవమూర్తులను వుంచి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవానికి చిత్తూరుకు చెందిన న్యాయవాది లోకనాథరెడ్డి, సావిత్రమ్మలు ఉభయదారులుగా వ్యవహరించారు.

## పంచాతీల ఆస్తుల పరిరక్షణలో సమిష్టికృష్టి అవసరం

**చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** పంచాతీలకు చెందిన ఆస్తుల సంరక్షణకు సమిష్టి కృషి అవసరమని ఎంపిడిఓ లీలామాధవి అన్నారు. బుధవారం స్థానిక పరిపాలనా భవనంలో మండలస్థాయి గ్రామపం చాయతీల ఆస్తుల రక్షణకు రెవిన్యూ, పంచాయతీ అధికారులతో సమావేశం జరిగింది. పంచాయతీలలో కార్యదర్శి, మండలస్థాయిలో ఎంపిడిఓలు పరిరక్షణ కమిటీలకు ఛేర్మన్లుగా వ్యవహరిస్తారన్నారు. ఉమ్మడి భూముల వివరాలు పంచాయతీ ఆస్తి రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు.అనంతరం పంచాయతీలకు చెందిన భూముల సంరక్షణపై అవగాహన కల్పించారు. రెవిన్యూ, పంచాయతీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు : తహశీల్దార్

**చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని తహశీల్దార్ భూపతి పార్వతి హెచ్చరించారు. మండలంలోని కాటిపేరి పంచాయతీలోగల సర్వేనంబర్లు 1, 2, 3, 67, 40లలో గల 198.89ఎకరాల సిజెఎఫ్ఎస్, ప్రభుత్వ భూమిలో ఇదివరలో పట్టాలు మంజూరు చేశారనీ, ఆయా పట్టాలు రద్దు పరచడం జరిగిందన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎవరూ ప్రవేశించరాదన్నారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాశీవిశ్వేరునికి ప్రత్యేక అభిషేకాలు

**చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** చౌడేపల్లి పరిధిలోని చిన్నకొండామర్రి సమీపంలోగల విశాలాక్షీ సమేత కాశీవిశ్వేశ్వరాలయంలో బుధవారం ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. ఉదయాన్నే వేదపండితుల ఆధ్వర్యంలో అభిషేక ప్రియుడు పరమ శివుడు, విశాలాక్షీలకు పంచామృతాభిషేకం, వివిధ జలాభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్మాణదాత మనోహర్, ఆయన సోదరుడు ధనుంజయలచే భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## మెకానిక్ సిబ్బందికి ఓఎం శిక్షకులచే శిక్షణ

**తిరుపతి రవాణ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో, డీపీటి ఓ మార్గదర్శకత్వంలో అశోక్ లేలాం డ్ వాహనాల పనితీరు మెరుగుదల చర్యలపై అశోక్ లేలాండ్ నుండి వడివేలు, ఫ్లీట్ గార్డ్ నుండి ఖాళి కుమార్, తిరుపతి డిప్యూటీ సీఎంఇ బాలాజీ ఆధ్వ ర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో తిరుపతి జిల్లా 10 డిపోల నుండి సాంకేతిక మరమ్మత్తుల నిర్వహణ సిబ్బంది, పర్యవేక్షణ సహాయకులు పాల్గొని నిర్వహణ విధానాలు, పనితీరు మెరుగుదల అంశాలపై చర్చించి నేర్చుకోవడం జరిగింది.

## ప్రభుత్వ అదనపు న్యాయవాదిగా బాలాజి

**చిట్వేలి, ఫిబ్రవరి 18ప్రభాతవార్త:**

రాజంపేట కోర్టు క్రిమినల్ విభాగంలో ప్రభుత్వం తరఫున అదనపు న్యాయవాదిగా బుధవారం చిట్వేలి గ్రామవాసి సీనియర్ న్యాయవాది నాయిని బాలాజీ ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాలు పాటు తాను కొనసాగున్నారు. బాలాజీ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా టిడిపి పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి లోకేష్ కు, రైల్వేకోడూరు,రాజంపేట కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిష్పక్షపాతంగా విధులను నిర్వహిస్తానని ఈ సందర్భంగా నాయిని బాలాజీ తెలిపారు.

# రైల్వే కోడూరు డివిజన్

## పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం వితరణ

**పుల్లంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంతం పల్లె ప్రాథమిక పాఠశాలకు బుధవారం మీకోసం మేమున్నాం గో సేవక సంగ్ సభ్యులు నీటి శుద్ధి యంత్రం ఉచితంగా బహుకరిం చారు ఈ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామగ్రికై నోట్ పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు తదితర అవస రాలకు తమ స్వచ్ఛంద సంస్థ ఉచితంగా అందించేం దుకు సిద్ధంగా ఉందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు ఈ గ్రూపు సభ్యులు మనోహర్ రెడ్డి కంబాల శ్రీనివాసులు నందలూరు తిమ్మారెడ్డి కావేటి చంద్ర ఎపాల్గొన్నారు

## నిరుపేద ముస్లింలకు సరుకులు

**రైల్వేకోడూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** రైల్వేకోడూరు పట్టణంలోని పోస్టు ఆఫీస్ సందు నందు ఉన్న కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఉన్న నిరుపేద ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు చైర్మన్ షేక్ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి ఏటా రంజాన్ మాసం నందు నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు షాకీర్, ఇమామ్, జామియా మసీదు అధ్యక్షులు ముజీబ్, పటాన్ మోలా, షేక్ మాను తో పాటు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

**పెనగలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 75 మంది విద్యార్థులకు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఓబిలిశాఖ వారు ఫరిక్షా సామాగ్రి అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మూర్తి తెలిపారు. బుధవారం ప్రధానోపాధ్యాయుడికి బ్యాంక్ అధికారులు ఫరిక్షా సామాగ్రి అందించారు. మార్చి 16వ తేదీ నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన పరీక్షా సామగ్రిని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఓబిలిశాఖ వారు అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు కె.క్రిష్ణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబిలి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అవగాహన సదస్సు

**రామకుప్పం,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

మండలంలోని రాజుపేట గ్రామం వద్ద మామిడి రైతులకు అవగాహన సదస్సు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉద్యానవన శాస్త్రవేత్త శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పూత దశ నుంచి కాయ కోత వరకు చెప్పట్లాల్సిన యాజమాన్యం పద్ధతులపై వివరించారు. వాతావరణం లో వేడి పెరగడం వల న నల్ల తామర ఉధృతి పూతలో దీనికోసం రైతులు నీటి తడి అందించాలన్నారు. పసుపు, నీలిరంగు గుజురాట్టలు తప్పనిసరిగా చెట్టుకి కట్టాలన్నారు. మామిడి కవర్లు 50 శాతం రాయితీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు చిన్నకృష్ణ, చలపతి, ఉమాపతి, కృష్ణారెడ్డి, అల్లి శీన, బాలరాజు, మంజునాథ్, హార్టికల్చర్ ఏడి పల్లవి డింపు ప్రియ, అధికారులు సుమన్, రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తారకరత్న మృతి తీరనిలోటు

**– పికె ఎం ఉడాచైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు**

**కుప్పం, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** సినీ నటుడు తారకరత్న మృతి తీరని లోటు అని పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారంస్థానికతెదేపాకార్యాలయంలోతారకరత్న మూడవ వర్ధంతి సందర్భంగా చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ సుధీర్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్ జాకీర్, కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, తెలుగుయువత అధ్యక్షుడు ప్రశాంత్, రెస్కో డైరెక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మండలంలోని వెండుగంపల్లి చెరువులో ఓ గుర్తు తెలియని వ్యక్తి పడిచనిపోయినట్లు గుర్తించామని అర్బన్ సిఐ శంకరయ్య తెలిపారు. మృతుడికి సుమారు 60ఏళ్లకు పైబడి వయసు ఉంటుందన్నారు. మృతదేహాన్ని చెరువునుంచి వెలికితీసి కుప్పం ఏరియా ఆస్పత్రి మార్చురీలో ఉంచామన్నారు. సదరు వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే కుప్పం పోలీసులను సంప్రదించాలని కోరారు. అర బ్న్ సిఐ 9440900733, ఎస్సై 8074927671, హెడ్‌కానిస్టేబుల్ 9390709191 నెంబర్లను సమాచారం అందించాలని కోరారు.

## నేటినుంచే రమజాన్ ఉపవాస దీక్షలు

**కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ముస్లింల పవిత్ర రమజాన్ మాసం ప్రారంభమైంది. గురువారం నుంచి రమజాన్ ఉపవాస దీక్షలు మొదలు కానున్నాయి. ముప్పై రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టడంతో పాటు తరావీహ్ నమాజులను ఆచరించడం, దివ్యగ్ర ంథం ఖురాన్‌ను పఠించడం, వినడం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆచరిస్తారు. బుధవారం రాత్రి నుంచే మసీదుల్లో తరావీహ్ నమాజులు పఠించడాన్ని ప్రారంభించారు.

## సెంట్రల్ పార్క్‌లో వేగంగా అభివృద్ధి పనులు

**కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కుప్పం పట్టణం నడిబొడ్డున ఉన్న సెంట్రల్ పార్క్ (జమీందారు పార్కు)లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతు న్నాయి. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో సుమారు రెండు ఎకరాల్లో ఉన్న సె ంట్రల్ పారు కను పది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు. పా ర్కులో ఆడిటోరియం, రన్నింగ్ ట్రాక్, ఇండోర్, ఔట్‌డోర్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే పార్కు నిర్మాణాలతో పాటు ఆధునాతన రీతిలో లైటింగ్ వసతి, మొక్కల పెంపకం చేపడ తారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**రామకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మండలంలోని 89 పెద్దూరు, ననియాల తాండా గ్రామాల్లో లబ్దిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ పంపిణీ చేశారు. పార్వతమ్మకు24వేలు, శివకుమార్‌కు 3.15లక్షలు, శోభకు 2లక్షల మేర చెక్కులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ మనోహర్, నేతలు నాగభూషణ ం, గజేంద్ర,కుమార్ నాయక్, లోకేష్ పాల్గొన్నారు.

## అంబటి కుటుంబ సభ్యులను కలిసిన మాజీ డిప్యూటీ సీఎం

**వెదురుకుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను బుధవారం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. గుంటూరులో రాంబాబు నివాసంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి అక్రమ అరెస్టు దారుణమని ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ధైర్యం చెప్పారు. జగనన్న అండగా ఉండగా వైసీపీ నాయకులకు, కార్యకర్తలు భయందోళన అవసరం లేదన్నారు. ఆయన వెంట గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జీ కృపాలక్ష్మీ, వెదురుకుప్పం ఎంపిటిసి పుత్తూరు రాధిక పురంధర్ రెడ్డి పెరుమాళ్ళపల్లె ఎంపిటిసి తోకల మురళి రెడ్డి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు కోలార్ ప్రకాష్, నాయకులు మరకాలకుప్పం రామయ్య, శివాజీ, హేమశేఖర్ రెడ్డి, గపూర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను అభినందించిన షణ్ముగం

**చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమీషనర్‌గా పదోన్నతి పొందిన చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌ను బిసీ సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ పి.షణ్ముగం అభినందించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధ వారం బిసీ సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం మున్సిపల్ కమీషనర్ నరసిం హప్ర సాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ చిత్తూరు నగర అభివృద్ధికి కమీషనర్ నరసింప్రసాద్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నా రన్నారు.

## చిత్తూరు నగర అభివృద్ధిలో కమీషనర్ పాత్ర కీలకం

**– సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా**

**చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

చిత్తూరు నగర అభివృద్ధిలో ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ పాత్ర కీలకమని సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా అన్నారు. చిత్తూరు నగర బిజెపి కార్యాలయంలో బుధవారం స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమీషనర్‌గా పదోన్నతి పొందిన కమీషనర్ నరసింహప్రసాద్‌ను బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, సత్య, రెడ్డి మస్తాన్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్స్‌లో పర్యవేక్షణ లోపం

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లోపంతో ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న హాస్టల్స్‌లో దిక్కు ముక్కు లేనివిధంగా ఉండడం విశేషం. పూర్తిగా విద్యార్థుల్లో సంబంధిత హాస్టల్స్ నందు సక్రమంగా ఉండకపోవడం హాజరు పట్టిని ఇంటి వద్దకే వెళ్లి వేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో రైల్వేకోడూరు ప్రాంతానికి వచ్చిన కలెక్టర్ వచ్చిన సందర్భంలో హడావుడిగా పనులు చేసుకొని మరల యధా స్థితికి రావడం ఆశ్చర్యపరుస్తుంది. ఇప్పటికైనా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రైల్వే కోడూరు హాస్టల్స్‌పై ప్రత్యేక నిఘా ఉంచితే మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## 26 నుండి జనసేన సభ్యత్వ నమోదు

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఈనెల 26 నుండి జనసేన సభ్యత్వ నమోదు నిర్వహించునున్నట్లు సీనియర్ నాయకులు బత్తిన గంగయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రైల్వేకోడూరు మండలంలో ఈ సారి భారీ ఎత్తున సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన అన్నారు. కోడూరు చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఈసారి పూర్తిస్థాయిలో జనసేనకు సభ్యత్వ నమోదును భారీగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. దళితులు, గిరిజనులు తోపాటు బడుగు బలహీనవర్గాలకుఈ పార్టీలో సముచిత స్థానం రాష్ట్ర అధ్యక్షులు కల్పించనున్నారు.

## ప్రిన్సిపాల్ పై పారదర్శకంగా విచారణ జరపాలి

**–ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్**



**పెనగలూరు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై సమగ్రంగా విచారించి చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేసారు. బుధవారం ఏపీ మోడల్ స్కూల్ పెనగలూరు లో గతంలో బాలికల హాస్టల్‌లో ఓ అమ్మాయి విషయంలో ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులు వ్యవహరించిన తీరుపై ఉపవిద్యాశాఖ అధికారి నాగయ్యకు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. హాస్టల్, పాఠశాలలో జరుగుతున్న పలు రకాల సమస్యలను డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో గిరి వరదయ్య,ఆర్ఎస్‌యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కొండయ్య, జిల్లా కమిటీ సభ్యులు జస్వంత్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం**

## రిటైర్డ్ ఎస్ఐ సుబ్రమణ్యంపిళ్ళై మృతి

**పలమనేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

పలమనేరుకు చెందిన రిటైర్డ్ ఎస్ఐ సుబ్రమణ్యం పిళ్ళై (68) మృతిచెందారు. మంగళవారం రాత్రి పలమనేరులో ఈయన నివాసంలో హటాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వేలూరు సిఎంసి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన ఈయన పదోన్నతిపై హెడ్ కానిస్టేబుల్‌గా ఎఎస్ఐగా ఎస్‌గా వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేసి పదవీ విరమణ చెందారు. మృతికి పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహులు, నారాయణ, పొన్నుడి, ఎన్జీఓ సంఘం నాయకులు నివాళ లర్పించారు.

## నేడు ఛత్రపతి శివాజీ శోభాయాత్ర

**పలమనేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్య వేదిక భజరంగదళ్ సంస్థల ఆధ్వర్యంలో పలమనేరులో ఈ నెల 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు శోభాయాత్ర లయన్స్‌క్లబ్ నుండి బయలు దేరి రంగమహల్ క్రాస్, లింగాయతు వీధి, బజారువీధి, రంగాపురం రోడ్డు, ఎంబిటి రోడ్డు జవిళివీధి, బసవన్న గుడి, రంగవమల్ క్రాస్ మీదుగా లయన్స్ క్లబ్ చేరుకుటుందని ప్రజలు ఛత్రపతి శివాజీ, భరతమాత చిత్ర పటాలతో స్వాగతం పలికి ఈ యాత్ర విజయవంతం చేయాలని కోరార

## 123 మంది ఉద్యోగాలకు ఎంపిక

**పలమనేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

పలమనేరు శ్రీవిద్యా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జాబ్‌మేళాలో 123 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎపి స్కిల్ డవలప్‌మెంట్, డిఎస్‌టిఓ కళాశాల యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళాకు 25 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 254 నిరుద్యోగులు పాల్గొనగా ఇందులో 123 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికారి గుణశేఖరరెడ్డి, కళాశాల చైర్మన్ ఇంటి మనోహర్, వైఎస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఎంపిడిఓ భాస్కర్, చైతన్య, శశికుమార్, స్వర్ణాంధ్ర కన్వీనర్ కల్యాణ్ చక్రవర్తి, హర్ష, శివ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం పీస్ కమిటీ ఏర్పాటు : సిఐ

**పలమనేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభంతో పాటు ఈ నెల 19న ఛత్రపతి శివాజీ శోభాయత్ర పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరులో హిందూ ముస్లిం భాయీ భాయీ అన్న నినాదంతో సంయుక్తంగా పీస్ కమిటీ ఏర్పాటు చేసినట్లు పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన హిందూ ముస్లిం పెద్దల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పీస్ కమిటీ ఏర్పాటు వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఉండాలన్నదే పోలీస్‌శాఖ ధ్యేయమన్నారు. ముఖ్యంగా యువత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని యుట్యూబ్ ఛానళ్ళు ఇంటర్నెట్‌లో అసభ్యకర పోస్టులు పెట్టవద్దని, ఎవరైనా ఇలాంటి చర్యలుకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐలు స్వర్ణతేజ, అసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు ఎంపికైన షేక్ అల్మాస్

**చిత్తూరురూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

చిత్తూరుపట్టణం, సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో బిబిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమారి షేక్ అల్మాస్ కర్నాటక ప్రభుత్వం డిపార్టుమెంట్ ఆఫ్ యూత్ ఎంపవర్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించబోయే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.మనోహర్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తరపున ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా ఏడు రోజుల పాటు జరగబోయే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు షేక్ అల్మాస్‌కు అర్హత సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. కాగా షేక్ అల్మాస్‌ను కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డా.షమ్స్ అక్తర్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు అభినందించారు.

## జిల్లా కలెక్టరును కలిసిన ఎస్సీఎస్టీ విజిలెన్స్‌సభ్యులు

**చిత్తూరురూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

## డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాలతో ఆర్‌టిఓ

**తిరుపతి రవాణ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో తిరుపతి నగరంలో అన్ని డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన రియల్ టైం గవర్నెన్స్ ద్వారా రవాణా శాఖ సేవలు పూర్తిగా పర్యవేక్షణలో ఉన్నాయి. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం ద్వారా అన్ని సేవల సంతృప్తి స్థాయిలను రికార్డ్ చేస్తూ రవాణా శాఖ పనితీరు పట్ల స్పందన నమోదు కావడం జరుగుతుంది. ఈ తరుణంలో తక్షణ సమావేశం ఏర్పాటుచేసి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ కొన్ని సూచనలు ఇచ్చారు. మోటార్ సైకిల్ , కారు సంబంధిత ఎల్ ఎల్ ఆర్ ఫీజు 410 రూపాయలు , డ్రైవింగ్ లైసెన్స్ కు రెండు రకాల వాహనాలు కలిపి 1260 రూపాయలు , నిర్దేశించిన సర్వీస్ ఛార్జ్ మాత్రమే చెల్లించాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్స్ సేవలకు నిర్దేశించిన ఫీజు అంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి హెచ్చరించారు. ఇంటరాక్టివ్ వాయిస్ రికార్డింగ్ సిస్టం ద్వారా అన్ని సేవలకు సంబంధించిన లావాదేవీలను,అధికారుల పనితీరులను సంబంధిత పౌరుల ద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తుందని తెలియజేస్తూ, ఫీజుల వసూళ్లలో పారదర్శకత పాటించాలని పౌరుల సేవల పట్ల నిర్దేశిత నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. అనధికారంగా నడుపుతున్న డ్రైవింగ్ స్కూల్స్ పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత పరిపాలన అధికారులు విజయ్ కుమార్ , విజయ్ ప్రశాంతి పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే చెరువు కట్ట చదును!

**తొట్టంబేడు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అక్రమణ దారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. రాత్రికి రాత్రే చెరువు కట్టలు చదును అయిపోతున్నాయి. కన్ను మూసి తెరచేలోపల చెరువులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల వెంచర్లుగా మారిపోతున్నాయి. దాంతో ప్రజలు అధికారులు ఉన్నారా? లేదా? అనే మీమాంసలో పడుతున్నారు. ఈ నేపథ్యంలో తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని తంగేళ్ళ పాళెం సింగిల్ విండో సమీపంలో ఓ చెరువు ఆక్రమణలకు గురౌతుంది. వెనుక ఉన్న ప్రైవేటు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు కట్టను రహదారిగా మార్చుకుంటున్నారు. అందుకే రాత్రికి రాత్రే చెరువు కట్ట మీద రోడ్డు వెలసింది. వెనుక ఉన్న వెంచర్‌లకు కోట్లు ధర పలకాలంటే చక్కటి రోడ్డు కావవాలి అందుకు చెరువు కట్టను ఎంచుకున్నారు. అయితే ఇక్కడ విద్యుత్ లైన్లు ఉన్నాయి. ఈ సమాచారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందినా మాకెందుకులే అన్నట్లు ఉన్నారు.

## ఆకట్టుకున్న భరత నాట్య ప్రదర్శన

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళావేదికపై ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. అందరు కళాకారులకు అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ఇఓ డి.బాపిరెడ్డి ఈ ఏడాది ఉదయం 10గంటల నుంచి కార్యక్రమాలకు అనుమతించారు. . సంప్రదాయ కళలతో ఆకట్టుకోవచ్చుననే అంశానికి నిదర్శనంగా ఉంది.'కందేనా నటరాజన,శంకర శ్రీగిరి నాధ ప్రభు' అంంటూ శివుని తాండవ నృత్యాన్ని వర్ణించారు. అర్ధనారీశ్వర స్తోత్రాలకు నాట్యం చేస్తుంటే పార్వతి పరమేశ్వరుల ఏకతత్వాన్ని అభినయించారు. ఆ కళాకారులకు దేవస్థానం అధికారులు అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించారు.

## వర్లి చిత్రకళతో రామాయణం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** వర్లి చిత్రకళతో రామాయనాన్ని వినూత్న పద్ధతుల్లో చిత్రీకరించినందువల్ల కళాకారులకు తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అవకాశం దక్కింది. డాక్టర్ వరలక్ష్మీ, కుమారి సాయి దీపికలు రామాయణాన్ని విన్నూత్న ఆర్ట్ అయిన వర్లిలో చిత్రికరించినట్లు వివరించారు. శ్రీకాళహస్తిలోని వృద్ధాశ్రమంలో నిర్వహిస్తున్న గివింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్తాపకులు వీరికి శిక్షన ఇచ్చినట్లు మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలుమాట్లాడుతూ గిరిజన తెగలో అరుదుగా కనిపించే వర్లీ ఆర్ట్ ద్వారా అతిసులువుగా విద్యాబోధన కూడ చేయవచ్చునని వివరించారు. 9,10 తరగతులు చదివే విద్యార్థులకు వారి పాఠ్యాంసాల్లోని సంపూర్ణ రామాయణాన్ని 20 నిముషాల్లో రివిజన్ చేసే విధంగా వర్లీ చిత్రకళ దోహద పడుతుందని వివరించారు. మొదటగా తాము తీసుకొచ్చిన పరిశోధనాత్మక వర్లి అర్ట్‌ను నూతన జాతీయ విద్యావిధానంలో సైతం ప్రవేశ పెట్టెందుకు సన్నాహాలు జరుగుతున్నాయని వరలక్ష్మీ, దీపికలు వివరించారు.

## ప్రవక్తల జీవితాలను మార్గదర్శకం కావాలి

**తొట్టంబేడు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** రోజు రోజుకు దివ్యఖుర్‌ఆన్‌కు దూరమౌతూ కష్టాలు కన్నీళ్లలో మునిగి తేలుతున్నామని దేవబన్ నుంచి వచ్చిన ముఖ్యఅతిథి మజాహిరుల్ ఉలమ్ (సహరన్‌పూర్)కు చెందిన మౌలాన మసూద్ అహ్మద్ ఆల్ ఫలాహి ఆవేదన వ్యక్తం చేసారు. పెద్దకన్నలి వద్ద గల మాహాదుల్ ఉలమ్ పలమనేరుశాఖ 16వ వార్షికోత్సం బుధవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మదరసా ఇన్‌చార్జి మౌలాన ఉస్మానియా గని అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవబన్ సమీపంలోని సహరన్‌పూర్ నుంచి వచ్చిన గురువు మాట్లాడుతూ అల్లాహ్ నుంచి వచ్చిన దివ్యఖుర్‌ఆన్‌లో మానవ జీవితానికి సంబంధించి సన్మార్గం గురించి మనిషి జీవిత రహస్యాన్ని పొందుపరచి ఉన్నారని అయితే ఖుర్ ఆన్‌తో దూరమై నిత్యం సమస్యలతో సతమతమౌతున్నామన్నారు. ఈ సమావేశంలో హఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్,ఆషరఫ్, మహమ్మద్ ఆలి, మౌలాన ఇమ్రాన్,ఖారీ ఫజలుర్ రహమ్మాన్ శ్రీకాళహస్తికి చెందిన ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

## 19 నుంచి మహాకుంభాభిషేకం

**తొట్టంబేడు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** చెన్నై రోడ్డులో వెలసిన షిరిడి సాయిబాబా ఆలయం మహాకుంబాభిషేకం ఈనెల 19నుంచి మూడు రోజుల పాటు నిర్వహిం చుటకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆలయాభివృద్ధి కమిటి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న మహాగణపతి పూజలు, వాస్తు పూజ,వాస్తు హోమంతో కుంబాభిషేక కార్యక్రమాలు ప్రారంభమౌతయాని వివరించారు. 22వ తేది ఉదయం పరివార దేవతలకు అష్టబంధనం,ప్రతిష్టాహోమం, దీక్షా హోమం,శాంతి హోమం,నాడీ అనుసంధానం మహాపూర్ణాహుతి షిరిడి సాయి నాధుని వారి మహాకుంబాభిషేకం మహోత్సవం, ప్రాణ ప్రతిష్ట, జీవకళాన్యాసం,మహానైవేద్యంకర్పూరనీరాజనంమంత్రపుష్పం,సర్వదర్శనంఏర్పాటు చేసినట్లువివరించారు.

## ప్రతి ఒక్కరు గ్రంధాలయంను సందర్శించాలి

**తొట్టంబేడు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్‌గా నియమించిన రెడ్డివారి గురువారెడ్డి శ్రీకాళహస్తి,తొట్టంబేడు గ్రంధాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సుకు, విజ్ఞానానికి వికాశానికి గ్రంధాలయాలు ఎంతో దోహద పడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలు ప్రతి రోజూ గ్రంధాలయానికి వచ్చి పిరియాడికల్స్‌ను పఠించాలన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయాల భవనాలను పరిశీలించారు. తొట్టంబేడు గ్రంధాలయం భవనాలుపురాతన మైనవిగా గమనించారు. ఇక్కడ పాఠ్యపుస్తకాల పరిస్తితి అందుబాటులో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు అవసరమగు పుస్తకాలు కావాలని విద్యార్థులు కోరారు. గురువారెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల కొనుగోలుకు ముఖ్యమంత్రి అనుమతించారన్నారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌కు జిల్లాలోని గ్రంధాలయాల పరిస్థితి దుస్తితిని గుర్తించి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు గురువారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో గురువారెడ్డితో పాటు కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్‌రవి, డాక్టర్ ఉమేష్‌రావు, సోయండి ఈశ్వరరెడ్డి, కుమార్ ఎంఎస్‌రెడ్డి, ఏ.మురళి, వెంకటసుబ్బారెడ్డి, రాధాకృష్ణ ప్రధానోపాధ్యాయులు టి.వెంకటయ్య, మునిసుబ్బారెడ్డి, రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఊరందూరు విద్యార్థి సత్తా

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** జేయియి మెయిన్స్ పోటీ పరిక్షల్లో గ్రామాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన ఓ రైతు కుటుంబానికి చెందిన విద్యార్థి తన సత్తా చాటారు. తొట్టంబేడు మండలం వ్యవసాయాధికారులు గా పని చేస్తున్న సురేంద్ర,ప్రవీణల కుమారుడు నాగోలు మోహిత్ నందన్‌రెడ్డి 98 శాతం మార్కులు సాధించి ర్యాంకు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేసారు. ఆ విద్యార్థిని పలువురు అభినందించారు.

## ఉపాధిహామీ పనులను తనిఖీ

**కేవీబీపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలంలోని తిమ్మసముద్రం, బైరవరాజుల కండ్రిగ, పీవీ కండ్రిగ ప్రాంతాల్లో తిరుపతి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసప్రసాద్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసప్రసాద్ తిమ్మసముద్రంలోని కొత్తగా వేసిన సీసీ రోడ్లను వాటి నాణ్యతను పరిశీలించి ఎక్కడ నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చర్యలు చేపట్టాలని, అలాగే అక్కడ ఉన్న డెవలప్‌మెంట్‌ని పరిశీలించారు. పరిశీలన తరువాత బైరాజుల కండ్రిగలోని అటవీ ప్రాంతంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నాటిన మొక్కలను వాటి పెరుగుదల పరిస్థితులను పరిశీలించారు. అలాగే పీవీ కండ్రిగలోని ఉపాధిహామీ పనులపై ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులకు సూచనలు చేస్తూ అప్రమత్తం చేయడం జరిగింది. తనిఖీల్లో మండల అధికారులు ఏపీవో భాస్కర్, ఏపీ సరిత, తిమ్మ సముద్రం ఫీల్డ్ అసిస్టెంట్ హరిలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**చంద్రగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వం స్వామి వారి బ్రహ్మోత్సవాలను టిటిడి, పోలీసు పరస్పర సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. శ్రీనివాసుడు తన ఇష్టసఖి శ్రీపద్మావతీ అమ్మవారు వివాహమాడిన అనంతరం స్వర్ణముఖీనదీ తీరాన వెలసియున్న శ్రీఅగస్త్య మహాముని వారి సూచనల మేరకు ఆరు మాసాలు పాటు శ్రీనివాస మంగాపురంలో అర్చామూర్తిగా వెలిశారని పురాణాలు తెలియజేస్తున్నాయి. టిటిడి ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 16 వరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు సోమవారం చక్రస్నానంతో ముగిశాయి. ఈ ఉత్సవాల నిర్వహణలో పోలీసు, టిటిడి విజిలెన్స్‌తో పాటు అధికార యంత్రాంగం పరస్పర సమన్వయ సహకారాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా నిర్విగ్నంగా విజయవంతం చేశారు. టిటిడి నూతన ఈఓగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రారంభమైన కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు గతంలో ఎన్నడూ లేని రీతిన సమర్ధవంతంగా భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, టిటిడి సివిఅండ్‌ఎస్‌ఓ కె.వి.మురళీకృష్ణ, టిటిడి అధనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈఓలు వీరబ్రహ్మం, డాక్టర్ ఎ.శరత్ ఇతర అధికార యంత్రాంగం శ్రీనివాస మంగాపురంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడంలో స్వయంగా పర్యవేక్షించడం భక్తుల భద్రతపై వారికి గల చిత్తశుద్ధిని సాటింది . ముఖ్యంగా గరుడవాహన సేవకు ఫెన్సింగ్ వినియోగించడం, వాహన సేవలో కఠిన నిబంధనలు పాటించడం, పోలీసు, విజిలెన్స్ సమన్వయం సక్సెస్‌కు కారణంగా నిలిచింది. క్షేత్ర స్థాయిలో అడిషినల్ ఎస్పీ (ఎల్‌అండ్‌ఓ) రవిమనోహరాచారి, టిటిడి విజిఓ గిరిధర్, ఎవిఎస్‌ఓ రమేష్‌కృష్ణన్, చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసాద్, ఎస్‌బి డిఎస్పీ వెంకటనారాయణ, సిఐ సురేష్‌కుమార్, ఎస్ఐలు రవిప్రకాష్ రెడ్డి, ప్రవళ్ళిక, అరుణాచలం, మురళి, భక్తవత్సలం, తమ సేవలను సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా సర్వత్రా ప్రశంసలు, అభినందనలు అందుకున్నారు.

## బిజెపి జిల్లా కార్యశాలను విజయవంతం చేయండి.!

-బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** సి.రామాపురం సమీపంలోని ఎస్పీఎం కళ్యాణ మండపంలో ఈ నెల 21న శనివారం జరిగే బిజెపి జిల్లా కార్యశాలను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి కోరారు. బుధవారం రాయలచెరువు కట్ట సమీప లోని రాయల్ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యశాలకు జిల్లాలోని మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు ప్రదాని నరేంద్రమోడీ చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** రామచంద్రాపురంలోని శ్రీ గీతాంజలి పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారని పాఠశాల డైరెక్టర్ నెల్లూరు మాదవి అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్టార్ లెవల్ త్రీలో రెండవ తరగతికి చెందిన విక్రాంత్ ప్రథమ బహుమతి, చాతుర్య ద్వితీయ బహుమతిని కైవశం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## టిడిపిలోనే కార్యకర్తలకు తగిన గుర్తింపు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** టిడిపిలోనే కార్యకర్తలకు తగిన లభిస్తుందని ఏపి ఎంఎల్‌ఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురవారెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పాలడుగు సురేష్, మురగయ్య, బీగాల రమేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బజార్లో యువకుడు కసాయి కత్తితో హల్ చల్!

**రేణిగుంట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రేణిగుంట పట్టణ నడిబొడ్డు అంబేద్కర్ సర్కిల్ వద్ద సుమారు 26 సంవత్సరాల యువకుడు కసాయి కత్తి పట్టుకొని చేసిన హల్చల్‌కు జనం పరుగులు తీసిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు ఇలా అస్సాం కు చెందిన గాలి బోర (26) మతిస్థిమితం లేని యువకుడు రేణిగుంట రైల్వే స్టేషన్లో రైలు దిగి నడుచుకుంటూ అంబేద్కర్ సర్కిల్ వరకు వచ్చాడట. అక్కడ ఉన్న చికెన్ షాప్ నుండి చికెన్ కొట్టే కసాయి కత్తిని తీసుకొని హంగామా సృష్టించాడు. ప్రజలు భయంతో తలా ఒక దిక్కు పరుగులు తీశారు. యువకుడు తన చేతిలోని కత్తితో చెవి కింద మెడ భాగం వద్ద పెద్ద గాయం చేసుకున్నాడు. రక్తం విపరీతంగా కారణంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొంది. అక్కడున్నవారికి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు అర్బన్ పోలీసులు ధైర్యం చేసి యువకుడిని పట్టుకొని చేతిలోని కత్తి లాక్కోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పొచ్చు. పోలీసులు స్థానిక వైద్యాధికారి చక్రపాణిని పిలిపించి అతనికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి పంపారు.

## ఎదుగుదల కోసం ఇష్టంతో చదవండి

**సత్యవేడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి అత్యున్నత స్థాయి ఎదుగుదల కోసం ఇష్టంతో చదవాలని సత్యవేడు ఎస్ఐ సాయినాథ్ చౌదరి కోరారు. బుధవారం స్థానిక బాబు జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ పరంధాం అధ్యక్షతన 16వ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మస్తాన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో రవి, మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు తదితరులు హాజరయ్యారు. ఎస్ఐ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి చదువు కీలకమన్నారు. అందు వల్ల విద్యార్థులు బట్టి పెట్టే చదువులు మాని పాఠ్యాంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ ముఖ్యమన్నారు. కళాశాల వార్షికోత్సవం పురస్కరించుకుని వివిధ తేడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబర్ట్, అధ్యాపకులు భాస్కర్, పళణి, ఈశ్వరన్, ఆయులు,నాగార్జున, భారతి, అపర్ణ, భానుప్రియ, సూర్య, ప్రియాంక, శ్రీనిత్య, తేజ తదితరులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేలో మూడో స్థానంలో ఉన్న రొంపిచెర్ల మండలం

**రొంపిచెర్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**

రొంపిచర్ల మండలంలో యూనిఫాడ్ ఫ్యామిలీ సర్వే చేయలేదని 9 మంది గ్రామ సచివాల ఉద్యోగులకు ఫిబ్రవరి నెల జీతాలు నిలిపివేయాలని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. రొంపిచెర్ల మండలంలో 9281 కుటుంబాలను యూనిఫైడ్ సర్వే చేయడానికి 63 మంది సచివాలయ సిబ్బందిని నియమించారు. ఇప్పటివరకు 7589 కుటుంబాల సర్వే పూర్తి చేసి 81.77 శాతం సాధించారు. చిత్తూరు జిల్లాలో జరిగిన సర్వేలో రొంపిచర్ల మండలం మూడవ స్థానంలో ఉంది. అయితే ఈ సర్వేలో హార్టికల్చర్, వ్యవసాయ శాఖ ఉద్యోగులు రైతులకు యూరియా పంపిణీ, ఈ పంట నమోదు కార్యక్రమాలు చేస్తున్నారని వారికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెండు వారాల గడువు కూడా ఇచ్చారు. అయితే ఎంపీడీవో జీతాలు నిలుపుదలలో ఇద్దరు హార్టికల్చర్ ఉద్యోగులు కూడా ఉన్నారు. జిల్లా అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని సచివాలయ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని పలువురు కోరుతున్నారు.

## ఆర్‌టిసికి గణనీయ ఆదాయం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా ఆర్‌టిసికి గణనీయ ఆదాయాలు వచ్చినట్లు డిపో మేనేజర్ రేవతి గురువారం తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన,రథోత్సవం సందర్భంగా గతంలో ఏ ఏడాది లేని విధంగా ఈ ఏడాది ఆదాయాలు వచ్చాయని ఆమె వివరించారు. రెండు రోజులకు రూ.56లక్షల 18వేలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది వైఫల్యాలు లేకుండా బస్సులు నడిపామని డిపో మేనేజర్ వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు బస్సులను నడపటంలో విజయం సాధించిన గ్యారేజ్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు,అసోసియేషన్ నాయకులకు సెక్యూరిటి సిబ్బందికి,ట్రాఫిక్ సూపర్‌వైజర్స్, కార్యాలయ సిబ్బందిని అభినందించారు.

# తిరుపతి డివిజన్

## నాణ్యమైన స్వదేశీ వస్తువులకు నిలయం క్రాఫ్ట్ బజార్.

**తిరుపతి విద్య ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన చేనేత హస్త కళా ప్రదర్శన (క్రాఫ్ట్ బజార్)ను టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. స్థానిక కేశవయ నగుంటలోని ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల వెనుక వైపున, జగజ్జీవన్ రావ్ పార్కు పక్కన ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ బజారనును ఆయన ముఖ్య అతిథిగా హాజరై విలేకరులతో మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను ఆదరించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత హస్తకళ కారులు, ఎంతో నైపుణ్యంతో రూపొందించిన ఆకర్షణమైనా వస్తువులు ఇక్కడ ప్రదర్శనకు ఉంచారన్నారు. ఉదయం 11 నుండి రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించే ఈ ప్రదర్శనలో వివిధ రకాల చేతిపనుల వస్తువులు, చేనేత బట్టలు లభిస్తాయి అని,ఆడ, మగ, చిన్న, పెద్ద అందరికీ అవసర,మయ్యే వస్తువులను ఇక్కడ అందుబాటులో ఉంచారన్నారు. నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు లభిస్తాయని, వేసవి కాలాన్ని పురస్కరించుకొని మూడు నెలల పాటు ఈ క్రాఫ్ట్ బజార్ కొనసాగుతుందని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని, చేనేత కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రవేశం ఉచితం అని తెలిపారు దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు ,చేతివృత్తులవారు 70 కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ బజార్ నిర్వాహకులు శ్రీనివాస్, చేనేత కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## టాటా సియర్రా,ఎక్స్టెస్, పంచ్ ఫెసిలిఫ్ట్ నూతన మోడల్ కార్లు ప్రారంభం.

**తిరుపతి విద్య ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**

విజయభారతి ఆటోమొబైల్స్ ఎండి వెంకట్రామన్ ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని టాటా సియర్రా, ఎక్స్టెస్, పంచ్ ఫెసిలిఫ్ట్ కొత్త మో డల్ కార్లను ప్రారంభించారు. స్థానిక మార్కెట్ యాడ్ టబున్ సమీపంలోని విజయభారతి ఆటోమొబైల్స్ షో రూమ్ లో టాటా సియర్రా కార్ ను కస్టమర్ నాని మొట్టమొదట బుక్ చేసుకుని అటు పిమ్మట లాంచ్ చేశారు. నాని మాట్లాడుతూ టాటా మోటార్స్ క్వాలిటీలో మొదటి స్థానం సాధిస్తుందని, ఆ సమస్త దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఆ కంపెనీకి చెందిన కార్ తనకు ఒకానొక దశలో ప్రాణాన్ని కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీవో మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు వాహనాన్ని నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. అంతకుముందు విజయభారతి ఆటోమొబైల్స్ ఎండి వెంకట్రామన్, జనరల్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ప్రతి కుటుంబానికి కార్లు ఎంతైనా అవసరం అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని టాటా సియర్రా,ఎక్స్టెస్, పంచ్ ఫెసిలిఫ్ట్ నూతన మోడల్ కార్లను మార్కెట్లోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ భాను ప్రకాష్,శ్రీనివాసులుభాస్కర్, విజయభారతి

# నేషనల్ హైవే రోడ్డును తవ్వేస్తున్నారు!

డక్కిలి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: పెంచలకోన-ఏర్పేడు జాతీయ రహదారిని ఎక్కడ పడితే అక్కడ తవ్వేస్తున్నారు. నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ, కండలేరు- శ్రీసిటీ పైప్‌లైన్ నిర్మాణం కాంట్రాక్టార్ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కండలేరు నుంచి తాగునీటి జలాలను శ్రీసిటీకి అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వంలో పైప్‌లైన్ నిర్మాణానికి కోట్లాది రూపాయలతో టెండర్ పిలిచారు. అయితే సదరు కాంట్రాక్టర్ నిబంధనలను పాటించకుండా ఏళ్ల తరబడి నిర్మాణాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వాస్తవానికి ఏ పనైనా నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ఈ కాంట్రాక్టార్ ఏళ్ల తరబడి నిర్మాణ పనులు కొనసాగిస్తుండండ పట్ల పలు అనుమానాలకు దారి తీస్తుంది. అంతేగాక పైప్‌లైన్ నిర్మాణంలో కార్యాచరణ ప్రణాళికలు లేక పోవడం వల్ల అక్కడక్కడ రైతుల అభ్యంతరాలు, నష్ట పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడం వల్ల పనులు నత్త నడకన సాగేందుకు అవకాశం ఏర్పడిందని ప్రజలు చెబుతున్నారు. ఇక డక్కిలి గ్రామానికి సమీపంలో ఉన్న కందలవారిపల్లి గ్రామంలో పైప్‌లైన్ నిర్మాణం కోసం ఏకంగా నేషనల్ హైవే రోడ్డునే తవ్వేసి పైపులు అమర్చారు. గత వారం రోజులు నుంచి ఈ పనులు పట్ట పగలే చేస్తుండడం గమనించిన మండల స్థాయి అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. హైవే రోడ్డును అనుకుని పైప్‌లైన్ నిర్మాణం చేయడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# స్వామి అమ్మవార్లకు ముత్యాల తలంబ్రాలు

(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)

స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్లకు సమర్పిస్తున్న తలంబ్రాల ముత్యాల సమర్పణకు దాతలు ముందుకు వస్తున్నారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా దాతలే ఇచ్చిన ముత్యాల తలంబ్రాల ను స్వామి అమ్మవార్ల తలపై పోసి కొన్నింటిని ప్యాకింగ్ చేసి కళ్యాణ వేదిక వద్ద కొందరికి అలాగే ఆలయంలో మరి కొందరికి అందించారు. శ్రీకాళహస్తీశ్వర జ్ఞానప్రసూనాంబ అమ్మవారి కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో సంప్రదాయబద్ధంగా ప్రశాంతంగా జరిగింది. కళ్యాణ కార్యక్రమాల్ని వేకువ జాము మూడు గంటలకు ప్రారంభించారు. మాంగల్యధారణ ఐదుగంటలకు జరిగింది. తరువాత సంప్రదాయ కార్యక్రమాలు తలంబ్రాలు, అరుంధతి నక్షత్ర దర్శనం కార్యక్రమాలను ఉదయం 7 గంటల వరకు నిర్వహించారు. సుమారు 15 సంవత్సరాలుగా స్వామి అమ్మవార్ల కళ్యాణానికి టెన్ కాశికి చెందిన ఎఎస్‌గుప్తా కుటుంబీకులు తలంబ్రాలుగా ముత్యాల్ని అందిస్తున్నారు.వారితో పాటు ఉభయదారులు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం ఉభయదారులు కైకాలవారి సంఘం తరపున ఒబ్బు మధు,తిరుతణ్ణికి చెందిన సంగుందర్ కులవెళ్ళుత్తూరుకు చెందిన మరబినర్ సంఘం సారధ్యంలో బియ్యంతో పాటు రెండు కిలలో ముత్యాల్ని అందించారు. అలాగే, కనిగిరికి చెందిన కదిరి బాబూరావు మరోరెండు కిలోల ముత్యాల్ని అందించారు. వీటిని స్వామి అమ్మవార్లకు తలంబ్రాలుగా అందించారు. బియ్యం కన్నా అధికంగా ముత్యాలు వచ్చాయి. రాబోవు రోజుల్లో కైలాసనాధునికి బియ్యం తలంబ్రాలు బదులు ముత్యాలే వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు. దేవస్థానం వీటిని సేకరించటం గమనించిన పలువురు భక్తులు తమకు ఈ అవకాశం ఇస్తారనుకుంటే సమర్పించే వారము కదా అని చెబుతున్నారు.

## రుద్రాక్షల పల్లకిలో స్వామి అమ్మవార్లు దర్శనం

(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామిఅమ్మవార్లు రుద్రాక్షల పల్లకిలో భక్తజనులకు దర్శనమిచ్చారు. మంగళవారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. బుధవారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతన వధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు. బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీధుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్న ఏనుగుల మండపం వద్దకు చేర్చారు. ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షల పల్లకిల్లో పయనిస్తుండగా 'రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,పర్యవేక్షకుడు నాగభూషనం యాదవ్, దఫేదార్ రాజాల పర్యవేక్షణలో స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.

## నూతన వధూవరులకు దేవస్థానం కానుక

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేకువ జామున జరిగిన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి హాజరైన నూతన వధూవరులకు దేవస్థానం తరపున సారె బంగారు తాళి బొట్టులను ఆలయ సంప్రదాయం ప్రకారం ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ దంపతులు ఇఓ డి.బాపిరెడ్డి, బిజెపి నాయకుడు కోలా ఆనంద్ దంపతులు అందించారు. దేవస్థానం మాత్రం 100 జంటలకు సారె అందించారు. అయితే పట్టణంలో మంగళ వారం రాత్రి ఏ లాడ్జి వద్ద చూసినా నాలుగుమాడా వీధుల్లో వధూవరుల బంధువులు దర్శనమిచ్చారు. కళ్యాణవేదిక వద్దకు వస్తే బాల్యవివాహాలు అంటూ రభస చేసే పోలీసులు, రెవెన్యూ, ఐసిడియస్ అధికారులు ఒక వైపు పరిశీలనలు జరుపుతుంటే వివాహాలు చేసుకోవానుకునే వారు సవాలక్ష దార్లు వెతుకున్నారు. కొత్త జంటలకు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, బిజెపి నాయకుడు కోలా ఆనంద్, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పలువురు సభ్యులచే దేవస్థానం సారెను అందించారు.

## గుడిమల్లం ప్రభావాన్ని దిశ దేశలా వ్యాపింపజేయాలి

-శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్

ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గిడిమల్లం ఆలయ ప్రాభావాన్ని దిశ దేశలా వ్యాపింపజేయుటకు ప్రచారం జరగాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి స్వాగతం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించి కొట్టె సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆలయానికి సంబంధించి ప్రభుత్వం ఎంతో శ్రద్ధగా ఉందన్నారు. అంతేకాక ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్ష సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయాన్ని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారన్నారు. దీనికి తోడు ఎంతో శ్రద్ధ ఉన్న ఇఓ రామచంద్రారెడ్డి, బోర్డు చైర్మెన్ బత్తల గిరినాయుడుల జోడి బాగుందన్నారు. ఆయనతో పాటు సభ్యులు నాగరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సింహ వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరస్వామి

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తిరూరల్)

శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వ రస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం స్వామి అమ్మవార్లు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను ఆలయార్చకులు చక్కగా ముస్తాబు చేసారు. కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. సింహావాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం జరిపారు.ఈ కార్యక్రమాలను సూరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుధీర్, అర్చకులు బాబు, రమణస్వామిలు వెంటరాగా గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది.

## నేడు గిరి ప్రదక్షిణ -పాదయాత్రకు సినీ నటి శ్రీయ

(శ్రీకాళహస్తి - ప్రభాతవార్త)

మహాశివరాత్రి సందర్భంగా గురువారం స్వామిఅమ్మవార్ల గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నారు. ఈ మహోన్నత కార్యక్రమాలకు ప్రముఖ సినీ నటి శ్రీయ హాజరౌతారని ఆలయాధికారులు తెలిపారు. ఈ గిరి ప్రదక్షిణను ఏడాదిలో రెండుసార్లు నిర్వహిస్తారు. మొదటిగిరి ప్రదక్షిణ సంక్రాంతి కనుమపండుగ సందర్భంగా నిర్వహిస్తారు. దీనిని కైలాసగిరిలో వెలసిన శివయ్య బంధు మిత్రులను శివరాత్రి, తన కళ్యాణోత్సవం ఆహ్వానంగా చెబుతారు. శివరాత్రి అనంతరం నిర వ్హించే గిరి ప్రదక్షిణను వివాహానికి విచ్చేసిన బంధుమిత్రులను సాదరంగా తీసుకెళ్ళి వదిలినట్టు చెబుతారు. శుకబ్రహ్మశ్రమం సమీపంలో 16 కాళ్ళ మండపం వద్ద ఎదురుసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరౌతారు. శ్రీకాళహస్తిలో ఆహ్లాదానికి సంబంధించి ఎలాంటి అవకాశాలు లేనందువల్ల భక్తులు ఉత్సవాలకు విశేష సంఖ్యలో హాజరౌతారు. ఎదురు సేవకు పట్టణానికి చెందిన వేలాది మంది హాజరు కావటం ఆనవాయితి.

## కమనీయంగా మొగిలీశ్వరుడి కళ్యాణోత్సవం

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొగిలీశ్వరుడి కళ్యాణోత్సవం బుధవారం రాత్రి కమనీయంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వివాహ కళ్యాణ వేదకను అర్చకులు, ఆలయ సేవకులు పచ్చని తోరణాలు, వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నూతన వధువైన ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలతో కణ్యాణ వేదిక వద్దకు అర్చకులు తీసుకు వచ్చారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి, అమ్మవార్ల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు స్వామి తరపున అమ్మవారికి మాంగళ్యధారణ చేశారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా చిత్తూరుకు చెందిన న్యాయవాది లోకనాధరెడ్డి, సావిత్రమ్మలు వ్యవహరించారు. స్వామి వారి కళ్యాణంను తిలకించడానికి పరిసర గ్రామస్తులతో పాటు పలమనేరు, బంగారుపాళ్యం, చిత్తూరు తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ ఉత్సవంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో 23 వినతులు

సత్యవేడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: సత్యవేడు బేరిశెట్టి కల్యాణ మండపంలో అదాలత్ చైర్‌పర్సన్, రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి అధ్యక్షతన నాగలాపురం విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్‌ని పర్యవేక్షణలో బుధవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విద్యుత్ సమస్యలపై ప్రజల నుంచి 23 వినతులు అందినట్టు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య పేర్కొన్నారు. ఇందులో బిల్లుల తేడాలు వంటి రెవెన్యూకి సంబంధించింది పది వినతులు కాగా మరో 13 వినతులు పేర్లు మార్పు, విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడం, ఇళ్ళపై పోతున్న విద్యుత్ తీగలను తొలగించడం వంటివి ఉందన్నారు. ఉదయం 11 గంటలకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ ప్రారంభం కాగానే ప్రజలు పలువురు విద్యుత్ సమస్యలపై అదాలత్ చైర్‌పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తికి వినతులు అందించారు. ఈ నేపథ్యంలో ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని రాచపాళెం గ్రామానికి చెందిన సుశీలమ్మ వినతి అందించారు. విద్యుత్ సర్వీస్ పేరును మార్చాలని సత్యవేడు పట్టణం దళవాయి ఆగ్రహారంకు చెందిన జయచంద్ర వినతి ఇచ్చారు. తమ విద్యుత్ మోటారు పంపు సెట్టు సంబంధించి దెబ్బతిన్న విద్యుత్ వైర్లను మార్చాలని జడేరి బాబుయాదవ్ విన్నవించారు. ఓల్టేజీ సమస్య తీర్చాలంటూ కాలమనాయుడు పేట జయకృష్ణ ఫిర్యాదు చేశారు. వరదయ్యపాళెం, శ్రీసిటీ, సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు మండలాల నుంచి పలువురు విద్యుత్ సమస్యలపై వినతులు ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి విద్యుత్ ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, ఎస్ఏవో శ్రీనివాసులు, పుత్తూరు ఈఈ దేవా, ఆశీర్వాదం, విద్యుత్‌శాఖ ఏఈలు వాసుదేవయ్య, పృథ్వీ, రాజ్ కిరణ్, శ్రీనివాసులురాజు, రవి, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమాలపై విచారణ జరపాలి!

ఏర్పేడు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని వికృతమాల పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 444లో జరుగుతున్న ఆక్రమాలపై 7రోజుల లోపల అక్రమాలు జరపకుంటే సిపిఐ సారధ్యంలో ఉద్యమం చేపడతామని బుధవారం సిపిఐ సారధ్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఇక్కడ ప్రభుత్వ భూముల సర్వేనెంబర్లనుమార్చి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసుకుంటుంటే రెవెన్యూశాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంలో ఆంతర్య మేమిటని తహశీల్దార్‌ను నిలదీసారు. గత ప్రభుత్వం తెచ్చిన 22ఏ జాబితా మార్పులు,చేర్పులు అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు, చెరువు కట్ట భూ సమతలీకరణ చట్టబద్ధమా? లేక ప్రజా ఆస్తులపై ఆక్రమదాడా? అని ప్రశ్నించారు. ఈ భూ ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఎందుకు వివరణ ఇవ్వటం లేదని సిపిఐ నిలదీసింది. అసైన్డ్ భూములు 1977 చట్ట ప్రకారం డికెటిలు బదిలీలు అమ్మకాలు చెల్లవని చెబుతుందన్నారు.1908 రిజిస్ట్రేషన్ చట్ట ప్రకారం సెక్షన్ 22-ఏ ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ నిషేధితమైనదన్నారు. రెవెన్యూ అధికారులు 7 రోజుల లోపల విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు తెలియ జేయాలన్నారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడి చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి జనమాల గురవయ్య, వైయస్ మణి, సర్దార్ శివకుమార్, చారులత,, జనార్ధన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక విద్యుత్ సమస్యల... పరిష్కారానికి ప్రాధాన్యం

-ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్

తిరుపతి,ఫిబ్రవరి 18ప్రభాతవార్త: పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సంబంధిత సమస్యలపై 26 వినతులు అందాయని ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం ఉదయం పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.26 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ సమ్యల్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. మూడవ బుధవారం తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండిని కలిసి నేరుగా విద్యుత్ సమస్యలను తెలియజేసి, పరిష్కారం పొందవచ్చని ఆయన తెలిపారు.

## ఐడియా టు ఐకాన్ సెమినార్

యూనివర్సిటీ(తిరుపతి),ఫిబ్రవరి 18ప్రభాతవార్త: పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎస్ఎస్ఐఐ ,ఇ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో, మైటీ-జెనెసిస్ ప్రోగ్రామ్ కింద"ఐడియా టు ఐకాన్ - స్టార్టప్ గ్రోత్ స్ట్రాటజీస్" అనే సెమినార్ నిర్వహించారు. 220 మందికి పైగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, స్టార్టప్‌ల ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, ఇన్వెస్టర్లు మరియు స్టార్టప్ నాయకులు పాల్గొని విలువైన సూచనలు అందించారు.ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమా నిపుణులను సత్కరించి, యువత, మహిళా ఇన్నోవేటర్లలో వ్యాపారాత్మకతను పెంపొందించడానికి ఎస్ఎస్ఐఐఈ-టిబిఐ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. ఒకరు దుర్మరణం

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: పట్టణానికి సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ అధికారి శరవణ్ సింగ్ (58) దుర్మరణం పాలయ్యారు. నెల్లూరు వైపు నుంచి బ్యాంకులకు సంబంధించిన బంగారాన్ని తీసుకుని చెన్నై వైపు వెళుతున్న వాహనం అదుపుతప్పి జాతీయ రహదారి పక్కనే ఉన్న లారీని వెనుక వైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో సెక్యూరిటీ అధికారి శరవణ్ సింగ్ అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. బ్యాంకు బంగారాన్ని తీసుకెళుతున్న వాహనం డ్రైవర్ నిద్రమత్తులో రోడ్డు పక్కన ఉన్న లారీని ఢీకొన్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బ్రహ్మ నాయుడు అక్కడికి వెళ్లి క్రేన్ ద్వారా లారీ కింద ఇరుక్కున్న వాహనాన్ని వెలుపలికి తీశారు. శరవణ్ సింగ్ మృతదేహాన్ని వెలుపలికి తీసి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే జాతీయ రహదారి పక్కన హోటళ్లు, మద్యం దుకాణాలు వెలసి ఉండటంతో రాత్రి వేళల్లో అధికంగా భారీ వాహనాలు రోడ్డు పక్కన నిలపడం పరిపాటిగా మారింది. దీంతో పలు వాహనాలు చీకట్లో గమనించకుండా వెనుకవైపు నుంచి వచ్చి ఢీకొనడంతో జరిగే ప్రమాదాలు అనేకం ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారి పక్కన వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వైభవంగా జరిగిన చండీ హోమం

వెంకటగిరి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: పట్టణంలోని కర్ణకమ్మ వీధిలో ఉన్న శంకరమఠం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఘనంగా చండీ హోమాన్ని మఠం నిర్వాహకులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి హోమాన్ని నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్భ సత్యనారాయణ మూర్తి, కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో బియ్యపు ముందంజ

-తిరుపతి ఎంపి గురుమూర్తి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: సామాజిక సేవలో జగన్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాకులు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముందంజలో ఉంటారని తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి అన్నారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృష్ణారెడ్డి మండపంలో నిరుపేద పెండ్లికుమార్తెలకు తాళిబొట్లు ఇచ్చే కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. సుమారు పాతికేళ్ళుగా మాజీ శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి క్రమం తప్పక నిరుపేదలకు వివాహాకానుకగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం రోజు తాళిబొట్టు ఇచ్చే సంప్రదాయాన్ని కొనసాగించటం ఆయనలోని సేవా నిరతికి నిదర్శనం అన్నారు. 48జంటలకు బంగారు తాళి బొట్లుతో పాటు నూతన వస్త్రాలను అందించారు. అధికారంలో ఉన్నా లేకున్నా బియ్యపు మధుసూధనరెడ్డి పేదల పక్షపాతి అని ఎంపి అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి, ఇతర పార్టీ నాయకులు సిరాజ్‌బాషా, పఠాన్ ఫరీద్‌ఖాన్,కంఠా ఉదయ్‌కుమార్, సురేష్,మున్నారాయల్, బుల్లెట్ జయశ్యాం, కొళ్ళూరు హరినాయుడు, ఫజల్,రామచంద్రరెడ్డి, లీల, జుంలేషా, పెరుమాళ్ చౌదరి, కంచిగురవయ్య, శేఖర్, లక్ష్మీపతి, సురేష్, కుమార్,జిలాని, శేఖర్, బాలిశెట్టి శేఖర్, యాగయాదవ్,ఆర్ట్ మణి, పాలమంగళం రవి, జీవికే రెడ్డి, జై కృష్ణ,మణీ వైకాపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మార్చి నెలాఖరు లోపు...

## ప్రకటన బోర్డుల పెండింగ్ పన్నులు చెల్లించండి

-కమిషనర్ మౌర్య

తిరుపతి,ఫిబ్రవరి 18ప్రభాతవార్త: తిరుపతి నగరం పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రకటన బోర్డుల పన్నులు మార్చి నెలాఖరు లోపు చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆదేశించారు. నగరంలోని ప్రకటన సంస్థల ప్రతినిధులకు ఈ ఆదేశాలివ్వడం ఇప్పుడు వేడెక్కిస్తోంది. ప్రకటన బోర్డుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు, తదితర విషయాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం కమిషనర్ సమావేశం నిర్వహించారు. నూతన ప్రకటన పన్నుల జీఓ గురించిన విధానాలను వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ ప్రకటన బోర్డులు ఏర్పాటు చేస్తున్నారనే పిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. గతంలో బోర్డులు ఏర్పాటు చేసిన వాటికి ఇప్పటికి పన్నులు చెల్లించడం లేదన్నారు. మార్చి 31 లోపు అన్ని పన్నులు చెల్లించకుంటే బోర్డులు తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలన్నా తప్పనిసరిగా నగరపాలక సంస్థ అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిసిపీ ఖాన్, టిపిఓ మధు, తదితరులు పాల్గిన్నారు.

## ఐ ట్రిపుల్ సి పనుల పురోగతిపై సమీక్ష

తిరుపతి,ఫిబ్రవరి 18ప్రభాతవార్త: నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులతో సమీక్షించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో సమీక్షి ంచారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల అనుసంధానం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమోళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.రాజు, ఎన్ఈసి సంస్థ జనరల్ మేనేజర్ అనురాగ్ సక్సెనా, కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు సతీష్ కుమార్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **KAILASAM SUDHAKAR**, (Old Name) S/o Munireddy Kailasam, R/at D.No.3-40, Main Street, Durgiperi (V), Yerpedu (M), Tirupati Dist.